

ఎమ్మెల్సీ శ్రీహరికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కూనూరు నాయకులు

## 'ఎమ్మెల్సీ కడియం'ను కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

జఫర్‌గఢ్, అక్టోబర్ 3: మండలంలోని కూనూరు బీఆర్ఎస్ శ్రేణులు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. హనుమకొండలోని శ్రీహరి నివాసంలో పార్టీ మండల అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కూనూరు గ్రామంలో మహిళలు, యువత సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని వారు తెలిపారు. అందుకు స్పందించిన కడియం మాట్లాడుతూ.. జఫర్‌గడ్ మండలంలోని కూనూరు గ్రామం అంటే తనకు ఎనలేని అభిమానమన్నారు. నియోజకవర్గంలోని ప్రజలు ఆశీర్వదిస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, సర్పంచ్ ఇల్లందుల కుమార్, జిల్లా నాయకుడు ఇల్లందుల శ్రీనివాస్, నాయకులు సంపత్, రాజు, కుమార్, సంపత్, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులు జాగ్రత్తగా నిర్వహించాలి



***శిక్షణ తరగతిలో అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్***

జనగామ చౌరస్తా, అక్టోబర్ 3: శాసనసభ ఎన్నికల విధులను జాగ్రత్తగా, సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌పై ఎన్నికల విభాగం సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి విభాగానికి ఒక నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. ఇప్పటికే వారందరికీ శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు. వచ్చే ఎన్నికల్లో అంచనాల వ్యయం, వీడియో సర్వేలైన్ సిస్టం, అనుమతుల మంజూరు, చెక్ పోస్టుల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. జిల్లాలోని మాస్టర్ ట్రెయినర్స్ ద్వారా ఎన్నికల విధుల్లో అనుసరించాల్సిన వ్యూహాలతో పాటు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం విధులు ఎలా నిర్వహించాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి ఈఆర్వోలు మురళీకృష్ణ, రామ్మూర్తి, ఏఈఆర్వోలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు 'సంఘం శరణం గచ్ఛామి' నాటక ప్రదర్శన

జనగామ చౌరస్తా, అక్టోబర్ 3 : జిల్లా కేంద్రంలోని జూబ్లీ గార్డెన్‌లో గురువారం సాయంత్రం 6 గంటల నుంచి 'సంఘం శరణం గచ్ఛామి' ఉచిత నాటక ప్రదర్శన ఉంటుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎన్ కోర్నేలియస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్రను నేటి తరాలకు తెలపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కలెక్టర్ శివలింగయ్య ఆదేశాల మేరకు నాటక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నాటక ప్రదర్శన ఉంటుందని, జనగామ నియోజకవర్గ ప్రజలందరూ నాటక ప్రదర్శనను తిలకించాలని కోర్నేలియస్ కోరారు.




ఉపాధ్యాయురాలు స్రవంతిని సన్మానిస్తున్న సర్పంచ్ కీర్తి లక్ష్మీనర్సయ్య

## అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

జనగామ రూరల్, అక్టోబర్ 3: ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేస్తే సమాజంలో గుర్తింపు పొందుతారని సర్పంచ్ కీర్తి లక్ష్మీనర్సయ్య అన్నారు. వెంకిర్యాల పాఠశాలలో మంగళవారం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. లయన్స్‌క్లబ్ ఆబాదీ జనగామ ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయురాలు వనబోజు స్రవంతికి ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందజేశారు. ఈ నేపథ్యంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో సర్పంచ్ కీర్తి లక్ష్మీనర్సయ్య మాట్లాడారు. ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికి తీయాలన్నారు. అనంతరం స్రవంతిని సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం దూడల రమేశ్, ఉపాధ్యాయులు లలిత, జగదాంబ, స్వరూప, పంచాయతి కార్యదర్శి దివ్యారెడ్డి, కారోబార్ రామగుండం రామనర్సయ్య, ఏలేంద్ర, లక్ష్మి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- సబ్బండ వర్గాల సంక్షేమమే సర్కారు ధ్యేయం
- ఓటమి భయంతోనే కాంగ్రెస్, బీజేపీ అసత్య ప్రచారం
- సమర్థవంతంగా తిప్పి కొట్టాలి
- బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం, రెడ్కో చైర్మన్ సతీశ్‌రెడ్డి
- డివిజన్ కేంద్రంలో వారియర్స్ ఆత్మీయ సమ్మేళనం





ప్రతిపక్షాల ఫేక్ న్యూస్‌ను ప్రొజెక్టర్ ద్వారా సోషల్ మీడియా వారియర్స్‌కు చూపిస్తున్న వై సతీశ్‌రెడ్డి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 3: స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని, ఈ క్రమంలోనే బీఆర్ఎస్‌పై ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టడంలో సోషల్ మీడియా వారియర్స్ కృషి చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని ఈఆర్ఎల్ గార్డెన్‌లో నిర్వహించిన సోషల్ మీడియా వారియర్స్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, విశిష్ట అతిథిగా రెడ్కో చైర్మన్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ వై సతీశ్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీహరి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని కొన్ని తండాలు, గ్రామాల్లో వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరికే ఓటు వేయాలని తీర్మానం చేసుకున్నారని తెలిపారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటమి భయంతో ప్రతిపక్ష పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టడంలో ముందుండాలన్నారు. అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని ప్రతి ఇంటా ప్రచారం చేయాలన్నారు. రానున్న రెండు నెలలు సోషల్ మీడియా వారియర్స్ కష్టపడి పనిచేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసే సోషల్ మీడియా వారియర్స్‌ను సంక్షేమ పథకాలు అందించి ఆదుకుంటానని, యువతపై వారి కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు.

### అసత్య ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలి : సతీశ్‌రెడ్డి

తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్ర అభివృద్ధికి సహకరించని కాంగ్రెస్, నిధులు కేటాయించని బీజేపీలు అసత్య ప్రచారాలతో ప్రజలను నమ్మించి ఓటర్లను మభ్యపెట్టాలని చూస్తున్నాయని, ఆయా పార్టీలు చేసే అసత్య ప్రచారాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని సోషల్ మీడియా వారియర్స్‌కు సతీశ్‌రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వంపై కాంగ్రెస్, బీజేపీ బ్రేకింగ్ న్యూస్ అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేసిన వీడియోలను ప్రొజెక్టర్ ద్వారా చూపిస్తూ వారికి అవగాహన కల్పించారు. అలాగే ఇతర పత్రికలు, చానల్స్ జరిగిన సంఘనటనకు విరుద్ధంగా ప్రచురిస్తున్నాయని, అసత్య ప్రచారాలాను తిప్పి కొడుతూనే, ఫేక్ న్యూస్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండు నెలలు కష్టపడాలని, ఎన్నికల అనంతరం వారికి మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, రాజేశ్ నాయక్, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, సర్పంచులు కోతి రేణుకా రాములు, ఎర్రబెల్లి శరత్, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌చార్జి రంగు రమేశ్, కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఎల్మకంటి నాగరాజు, కడియం యువసేన సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎండీ హఫీజ్, కడియం యువసేన స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూర్, జఫర్‌ఘడ్, రఘునాథపల్లి, వేలేరు మండలాల అధ్యక్షులు జీడీ ప్రసాద్, ఇల్లందుల విజయ్, వడ్లకొండ శివప్రసాద్, నర్సింహ, అనుదీప్, కడియం యువసేన ప్రధాన కార్యదర్శి సొదరపల్లి సంపత్‌రాజ్, ఉపాధ్యక్షుడు పల్లె శ్రీనివాస్, బూర్ల రాజు, కట్ల అఖిల్, కొర్రె వెంకటేశ్ నాయక్, మేకల శ్రీకాంత్, గొరిగె రాజు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ

చిల్పూరు, అక్టోబర్ 3 : మండలంలోని లింగంపల్లిలో మహిళా కమ్యూనిటీ భవన నిర్మాణానికి మంగళవారం సర్పంచ్ ఎద్దునూరి రవీందర్ భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడారు. గ్రామంలోని మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి సరైన భవనం లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిసి మహిళా కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరాగా, ఎమ్మెల్సీ నిధుల నుంచి రూ.10లక్షలు విడుదల చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రచ్చ రవీందర్, నాయకులు జే ప్రభాకర్, కొయ్యత సత్తయ్య, ఎం ఉప్పలయ్య, ఏ వెంకటేశ్, ఎల్లయ్య రాజన్న, కే రాజయ్య, వీవోఏలు ఎస్ వైష్ణవి, ఏ రమాదేవి, ఎం రమాదేవి, ఎం రవళి, కే రమ, జీ సునీత, గ్రామ మహిళా సంఘం నాయకురాళ్లు పాల్గొన్నారు.



మంత్రి పర్యటన సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మండల నాయకుడు సుందరరాంరెడ్డి

## 'తండా బాట'ను విజయవంతం చేయాలి

***9న మంత్రి ఎర్రబెల్లి రెండో విడుత కార్యక్రమం***

దేవరుప్పుల, అక్టోబర్ 3: ఈనెల 9న పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేపట్టనున్న రెండో విడుత 'తండా బాట' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం పెదతండాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి మాట్లాడారు. సోమవారం మండలంలోని గిరిజన గ్రామ పంచాయతీలైన బంజర, ధరావత్ తండా, ధర్మగడ్డ తండా, నల్లకుంట తండా, చిప్పరాళ్లబండ తండా, పెదతండా, పడమటి తండా(డీ)ల్లో మంత్రి దయాకర్‌రావు పర్యటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి పనుల ప్రారంభం, మంజూరైన పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు. మంత్రి పర్యటనలో తండావాసులు మంత్రిని నేరుగా కలిసి తమ సమస్యలు చెప్పుకునే అవకాశం ఉంటుందని, ఈ తండాబాటను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ రాంసింగ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, అధికార ప్రతినిధి, సుడిగెల హనుమంతు, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, ఎంపీటీసీ గుగులోత్ ఆశాజ్యోతీ భగవాన్, సర్పంచ్ కోక్యానాయక్, గ్రామ శాఖ అధ్యక్షుడు టాన్‌సింగ్, కార్యదర్శి గుగులోత్ మోహన్, రాంసింగ్, సుధాకర్, పవన్, వసింధర్, హేమ, చంద్రభాను, భాస్కర్, శంకర్, రాజన్న, లక్కు, బిక్కు, కిషన్, మహేందర్, రాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



బియ్యం, నగదు అందిస్తున్న సర్పంచ్ కొమురయ్య

పాలకుర్తి, అక్టోబర్ 3 : మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన చెరిపల్లి బాబు, యాటల భిక్షపతి ఇటీవల మృతి చెందగా కుటుంబ సభ్యులను మంగళవారం డాక్టర్ చుక్క రామయ్య ఫౌండేషన్ సభ్యులు పరామర్శించారు. బియ్యం, రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. సర్పంచ్ మంద కొమురయ్య, ఫౌండేషన్ అధ్యక్షుడు పుల్లయ్య, సభ్యులు అనుముల మహేందర్, బెల్లి సంపత్, పులి కొమురెల్లి పాల్గొన్నారు.


**SRI KAKATIYA INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES**

(Approved by PCI, New Delhi, Affiliated to Kakatiya University)
Near Waddepally Filterbed, Unikicherla Road, Hanumakonda, (TS) – 506 370
Cell No. 9246895795, 9246895797 Email : skipswarangal@gmail.com

**NOTIFICATION FOR B – CATEGORY ADMISSIONS INTO B.PHARMACY AND M.PHARMACY FOR THE ACADEMIC YEAR 2023-2024**

| Course | Branch | Total Intake | Category "B" Seats | EAMCET Code / PGECET Code |
|---|---|---|---|---|
| B.Pharmacy | B.Pharmacy | 100 | 30 | SKIH |
| M.Pharmacy | 1. Pharmaceutics | 15 | 04 | SKIH1 |
| | 2. Pharmaceutical Analysis | 15 | 04 | SKIH1 |
| | 3. Industrial Pharmacy | 15 | 04 | SKIH1 |
| | 4. Regulatory Affairs | 15 | 04 | SKIH1 |

Applications are to be submitted on or before 06.10.2023. The admissions are made as per rules Govt. of Telangana & KU.

Sd./- Secretary & Correspondent